# తల్లిదండ్రులకు అప్పగించిన రామాయంపేట పోలీసులు



**రామాయంపేట, ఆగస్టు: 10. మహాప్రభ**
ఆగస్టు 6న అదృశ్యమైన ముగ్గురు బాలురు క్షేమంగా తల్లిదండ్రుల చెంతకు చేరుకున్నారు.

**బాలుర వివరాలు:**
1. మనోజ్ – కేఎస్ఆర్ కాలనీ
2. ధనుష్ – కేఎస్ఆర్ కాలనీ
3. షేక్ సమీర్ – 9వ తరగతి

పోలీసుల దర్యాప్తులో బాలురు కిడ్నాప్ కాకుండా, కుటుంబాల్లో భయంతో స్వచ్ఛందంగా వెళ్లిపోయినట్లు తేలింది.
14 ఏళ్ల వయసులోపు బాలురు రైలు ఎక్కి కామారెడ్డికి, అక్కడి నుండి నాందేడ్ వరకు వెళ్లి, తిరిగి కామారెడ్డికి వచ్చినట్లు విచారణలో వెల్లడైంది.

శనివారం రాత్రి పోలీసు సిబ్బంది కామారెడ్డికి వెళ్లి ముగ్గురు బాలురను రామాయంపేటకు తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.

**పోలీసుల సూచన:**
CI సైదానాయక్ మాట్లాడుతూ "పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ, నిఘా ఉంచ లని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు
రామాయంపేట 3 మంది బాలురు సేఫ్
ఆగస్టు 6 నుండి మిస్సింగ్ అయిన ధనుష్, మనోజ్, సమీర్ క్షేమంగా దొరికారు. పోలీసుల కృషితో కామారెడ్డి నుండి తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు.
కిడ్నాప్ కాదు, భయంతో ఇంటి నుండి వెళ్లిపోయినట్లు పోలీసులు తెలిపారు. ఇకనైనా తల్లిదండ్రులు పిల్లలపై స్కూల్ నుండి వచ్చిన తర్వాత ఏం చేస్తున్నారు అని వారిపై నిగా ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.
తమ పిల్లలను తల్లిదండ్రులకు చేర్చడంతో వారు
రామాయంపేట పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు

# కాట్రియాల గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త తల్లి మృతి

**కుటుంబాన్ని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి**



**రామాయంపేట ఆగస్టు 10 మహాప్రభ**
కాట్రియాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త కొత్త సుధాకర్ రెడ్డి గారి తల్లి కొత్త శ్యామల గారు ఆదివారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి గారు ఈరోజు కాట్రియాల గ్రామంలోని సుధాకర్ రెడ్డి గారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. శ్యామల గారి మృతికి సంతాపం తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కఠిన సమయంలో ధైర్యంగా ఉండాలని, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాట్రియాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పకాట్రియాల గ్రామ బిఆర్ఎస్ కార్యకర్త కొత్త సుధాకర్ రెడ్డి గారి తల్లి కొత్త శ్యామల నిన్న స్వర్గస్తులయ్యారు. ఈరోజు మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి పద్మాదేవేందర్ రెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వంకాయల సుగుణకు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి నివాళి.



**మెదక్ జిల్లా -10ఆగస్ట్ (మహాప్రభ )**
మెదక్ మండలం రాయన్ పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకట్ తల్లి వంకాయల సుగుణ ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి సోమవారం రాయన్ పల్లి గ్రామానికి చేరుకుని సుగుణ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుమారుడు వెంకట్, భర్త లక్ష్మీనారాయణను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనారోగ్యంతో సుగుణ మృతి చెందడం చాలా బాధాకరమని పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. వీరి వెంట జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు ఎం. లావణ్యరెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షుడు అంజగౌడ్, మాజీ సర్పంచ్ నాగులు, నాయకులు బద్రి, బాలయ్య, నర్సగౌడ్, నర్సింలు, గ్రామస్థులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ సంఘం తొలి అధ్యక్షుడు పండ్ల బండి సైదులు ముదిరాజుకు సన్మానం..



**మునుగోడు -10ఆగస్ట్ (మహాప్రభ**
బట్లకాల్వ గ్రామ ముదిరాజ్ కుల సంఘం తొలి సారిగా నూతన కమిటీని సోమవారం రోజున అధ్యక్షుడిగా జిట్టగోని సైదులు ముదిరాజ్ (పండ్ల బండి) ఏకగ్రీవంగా ఎన్నిక సందర్భంగా సాలూవతో పందుల రాజేష్, జిట్టగోని నరేష్, నేరటి మల్లేష్ యాదవ్, బిసం మల్లేష్ కలిసి చిరు సన్మానం చేయడం జరిగింది.

# చిట్యాలలో పోలీసుల కమ్యూనిటీ సమావేశం

**-సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి.**
**-ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస రావు**



**తాడ్వాయిఆగస్టు10(మహాప్రభ)**
గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పోలీసు వ్యవస్థపై మరింత నమ్మకం కల్పించడంతో పాటు, నేరాల నియంత్రణకు ప్రజల సహకారాన్ని తీసుకునే ఉద్దేశంతో చిట్యాల గ్రామంలో సోమవారం కమ్యూనిటీ పోలీసింగ్ సమావేశం నిర్వహించారు. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రావు, తాడ్వాయి ఎస్ఐ, విలేజ్ పోలీస్ ఆఫీసర్ యాదగిరి, గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, అనుమానాస్పద యాప్‌ల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, వ్యక్తిగత సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురికాకుండా కుటుంబ సభ్యులు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కోరారు.

**యువత ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకోవాలి**
ప్రస్తుతం ప్రభుత్వం విడుదల చేస్తున్న వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లను యువత సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ సూచించారు. నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు సన్నద్ధమై మంచి ఉద్యోగాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా తమ భవిష్యత్తు కోసం లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు.
--డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడమే కాకుండా కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని డీఎస్పీ హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారిస్తూ డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామంలో ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు.

**సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ**
గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణతో పాటు నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించడంలో పోలీసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు సహకరించాలని, గ్రామంలోని ముఖ్యమైన ప్రాంతాలు, కూడళ్ల వద్ద నిఘా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.
నేరాల నియంత్రణలో ప్రజల పాత్ర కీలకం
పోలీసులు మాత్రమే నేరాలను పూర్తిగా నియంత్రించడం సాధ్యం కాదని, ప్రజల సహకారం ఎంతో అవసరమని డీఎస్పీ తెలిపారు. గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసులకు ప్రజలు అందించే సమాచారం నేరాల నియంత్రణకు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు.
ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పలు సమస్యలు, సూచనలను పోలీసుల దృష్టికి తీసుకురాగా, వాటిపై డీఎస్పీ స్పందించారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.
కార్యక్రమంలో తాడ్వాయి ఎస్ఐ నరేష్, విలేజ్ పోలీస్ ఆఫీసర్ యాదగిరి, చిట్యాల గ్రామ సర్పంచ్ రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిపై హార్గర్ తిరంగా జండా ఎగురవేయాలి

**-బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి**



**మెదక్ జిల్లా. 10ఆగస్టు(మహాప్రభ ):**
ప్రతీ ఇంటిపై హార్గర్ తిరంగా జండా ఎగురవేయాలని బీజేపీ పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు వడ్లసంతోష్ చారి పిలుపునిచ్చారు. సోమవారం పాపన్నపేట మండల పరిధిలో కొత్తపల్లి ఫంక్షన్ హాల్ లో హర్గర్ తిరంగా కార్యక్రమాన్ని వడ్ల సంతోష్ చారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఇంటింటికి జెండా పండగ కార్యక్రమాన్ని నిర్వహించే దిశగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరవేసే ఉద్దేశంతో సన్నాహక సమావేశం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు గడ్డం కాశీనాథ్ ఆధ్వర్యంలో మండలంలో బిజెపి వివిధ మోర్చాలకు అధ్యక్షులను నియమించి, నియామక పత్రాలను అందజేశారు. వారిలో
మహిళా మోర్చా: మన్నె సుమలత (యూసుఫ్ పేట)
ఓబిసి మోర్చా: వడ్ల బాగేష్ (మిన్పూర్)
యువ మోర్చా: కేరూరి జగదీష్ (అబ్లాపూర్)
కిసాన్ మోర్చా: జిన్నా గోపాల్ (నార్సింగి)
ఎస్సీ మోర్చా: బాబు (గాజుల గూడెం)
ఎస్టీ మోర్చా: పాతలోత్ వెంకట్ నాయక్ (పొడిచన్పల్లి తండా)
అధ్యక్షులుగా మండల కోర్ కమిటీ నిర్ణయించి ప్రకటింతించినట్లు వెల్లడించారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రజలందరూ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మన దేశ ఐక్యతను చాటి చెప్పే విధంగా ప్రతి ఒక్కరూ తమ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పాల్సిందిగా నరేంద్ర మోడీ పిలుపును ఆచరిద్దామని పిలుపునిచ్చారు. ఆగస్టు 12వ తేదీ బుధవారం రోజు పాపన్నపేట మండల కేంద్రంలో నిర్వహించబోయే తిరంగా ర్యాలీకి పార్టీలకు, కుల, మతాలకతీతంగా ప్రతి ఒక్కరు విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగా పేర్కొన్నారు. నూతనంగా మోర్చా అధ్యక్ష బాధ్యతలను స్వీకరించిన నాయకులందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారి ఆధ్వర్యంలో వివిధ మోర్చాలు బలోపేతం అవుతాయని ఆయన ఆశా భావాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మల్లేశం, మైనార్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్, మండల ప్రధాన కార్యదర్శి గొల్ల నాగభూషణం, ఉపాధ్యక్షులు బొక్కల భాగేష్, సీతానగర్ మల్లేష్, కార్యదర్శులు అన్నారం రాజు, వడ్ల చంద్రశేఖర్, శేఖర్, సాయిబాబా, సత్యం, చంద్రయ్య, రాజేందర్, సంతోష్, మురళి, చక్రపాణి, శంకరయ్య, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే



**రామంపేట ఆగస్టు 10 మహాప్రభ**
ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు శుభాకాంక్షలు రామాయంపేట పట్టణంలో నిర్వహించిన శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల్లో మెదక్ లిఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే గారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ, "అమ్మవారి కృపాకటాక్షాలతో వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు బాగుండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని" కోరుకున్నారు. బోనాల ఉత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. రామాయంపేట బోనాల ఉత్సవం శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవంలో పాల్గొన్న మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ గారు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం, ప్రత్యేక పూజలు ప్రజలందరూ సుఖంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు


# వరుణ యాగంలో పూర్ణహుతి కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 10 మహాప్రభ**
రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని పంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ వద్ద నిర్వహించిన వరుణ యాగం పూర్ణాహుతి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా దేవరకద్ర నియోజకవర్గ శాసన సభ్యులు మధుసూదన్ రెడ్డి వరుణ యాగం లో పాల్గొన్నారు వర్షాలు సమృద్ధిగా కృషి రైతులకు పంటలు బాగా పం డాలని రైతులు ప్రజలు సంతోషంగా ఉండాలని వరుణ యాగం చేశారు

# కల్యాణ వైభోగం..

**-వరుడు రామయ్య.. వధువు సీతమ్మ.. పునర్వసు నక్షత్రం.. సందర్భంగా కల్యాణ వైభోగం.. .పులకించిన మెదక్ పట్టణం**



**మెదక్ జిల్లా -10ఆగస్ట్ (మహాప్రభ )**
కల్యాణ వైభోగం.. ఆనంద రాగాల శుభయోగం.. రఘువంశ రామయ్య.. సుగుణాల సీతమ్మ.. వరమాలకై వేచు సమయాన.. చెలి మనసు గెలిచాకే శివ ధనసు విరిచాకే వధువు మది గెలిచాకే మోగింది కల్యాణ శుభ వీణ.. వరుడు రామయ్యగా వధువు సీతమ్మగా కనువిందు చేయగ.. కనులు తరించేను.. మనసులు పులకించేను.. ఆ శుభ ఘడియలకు మెదక్ లోని శ్రీ కోదండ రామాలయం వేదికైంది. రామాలయ దివ్య క్షేత్రంలో పునర్వసు నక్షత్ర పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. కమిటీ ఆధ్వర్యంలో ఉదయం అర్చకుల ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామి వారి జన్మ నక్షత్రమైన పునర్వసు సందర్భంగా సాయంత్రం శ్రీ సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ అద్భుత ఘట్టాన్ని భక్తులు తిలకించారు. రామ నామస్మరణ తో ప్రాంగణం మార్మోగింది..

# దేవరకద్ర మున్సిపాలిటీలో హై వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్ వేయించిన చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి



**దేవరకద్ర ఆగస్టు 10 మహాప్రభ**
దేవరకద్ర శాసనసభ సభ్యులు మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర మున్సిపాలిటీలోని ఎద్దుల సంత బజారులో ఉన్న లో వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్ను తీయించి హై వోల్టేజ్ ట్రాన్స్ఫార్మర్ను చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి దగ్గర ఉండి ఎలక్ట్రిసిటీ అధికారులతో ఫిట్టింగ్ చేయించారు

